బాలికల పరిరక్షణ అందరి బాధ్యత

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20 : బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యా అన్నారు. బేటీ బచావో ..బేటీ పఢావో పోస్టర్‌ను ఆయన శనివారం విడుదల చేశారు. ఆ పోస్టర్‌పై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు బేటీ పఢావో...బేటీ బచావోపై కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధితురాలికి పరామర్శ..

రామంతాపూర్, జనవరి 20 : ఊపిరితిత్తుల సమస్యతో నాచారంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలు చిలుకానగర్‌కు చెందిన అంజలిని శనివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాసశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వార్డుకార్యాలయ సేవలు అందుబాటులోకి తెస్తాం

ఉప్పల్, జనవరి 20 : నాచారం వార్డు కార్యాలయాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతిసాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలో రూ.75 లక్షలతో నిర్మించిన నూతన వార్డు కార్యాలయాన్ని శనివారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వార్డు ఆఫీస్‌ను ప్రారంభించి, త్వరలోనే కార్యాలయ సేవలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ రూప, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్, సాయిజెన్ శేఖర్, మల్లికార్జున్‌గౌడ్, ముత్యంరెడ్డి, మింద్రాల స్వామి, రామకృష్ణ, విఠల్‌యాదవ్, రాజు, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఉంటాం..

ఐడీ కార్డులున్నా ఎలా తొలగిస్తారు..?

- న్యాయం జరిగే వరకు పోరాటం..
- సమస్య పరిష్కరించాలని సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా
- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

డిఫెన్స్‌కాలనీలో వీధి వ్యాపారాన్ని కూల్చివేసిన ప్రాంతాన్ని పరిశీలించి, వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి, జనవరి 20: వీధి వ్యాపారులకు అండగా ఉంటామని, అధైర్య పడవద్దని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్‌లో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసుకున్న వ్యాపార నిర్మాణాలను ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం నేరేడ్‌మెట్ డివిజన్ డిఫెన్స్ కాలనీ పార్కు పక్కనున్న టిఫిన్ సెంటర్లు, జేజే నగర్‌లోని కూరగాయల షాపులను జీహెచ్ ఎంసీ అధికారులు కూల్చివేయగా.. శనివారం ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే పరిశీలించి.. వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటికే తమ వద్ద ఐడీకార్డులు ఉన్నాయని తెలిపినా కూడా అధికారులు దగ్గరుండి కూల్చి వేశారని వ్యాపారులు తెలిపారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యాపారాలు జరుపుకుంటున్నామని.. ఇప్పుడు తమకు జీవనాధారం ఎలా అని వాపోయారు. దీంతో వీధి వ్యాపారాలను తొలగించడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి.. మీకు అండగా ఉంటానని అన్నారు. అనంతరం వీధి వ్యాపారుల సమస్యను పరిష్కరించాలని కోరు తూ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

కక్షసాధింపు చర్యలను సహించం..

వీధి వ్యాపారులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను సహించమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వీధి వ్యాపారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులను జారీ చేసిందని.. అయినా తొలగించడం దారుణమన్నారు. చిరు వ్యాపారులు చట్టప్రకారం రోడ్ల పక్కన కూరగాయలు, టిఫిన్ సెంటర్లు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. ముద్ర లోన్స్ తీసుకుని, ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని రుణాలతో వ్యాపారాలు చేకుంటున్నారని అన్నారు. ఎన్నికల తర్వాత ఓడిపోయామన్న కక్షతో వీధి వ్యా పారుల షాపులను ధ్వంసం చేయడం దారుణమని అన్నారు. వీధి వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికాంత్ ఫోన్‌లో ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ప్రస్తుతం వ్యాపారాలను చేసుకోమని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాముయాదవ్, జీకే హన్మంతరావు, రావుల అంజయ్య, సూరి, శంకర్‌రావు, శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్

నేరేడ్‌మెట్, జనవరి 20: ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. శనివారం జీకే కాలనీలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాతృపురి కాలనీ, జీకే కాలనీవాసుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బద్దం పరశురాంరెడ్డి, జీకే హన్మంతరావు , కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఐలుగా బాధ్యతల స్వీకరణ..

ఉప్పల్/ చర్లపల్లి/మల్కాజిగిరి/ ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20 : ఉప్పల్, నాచారం, చర్లపల్లి , మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్లుగా ఎలక్షన్‌రెడ్డి, నందీశ్వర్‌రెడ్డి, రవీందర్, సత్యనారాయణలు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం వారు బాధ్యతలు స్వీకరించారు. అలాగే.. పోచారం ఐటీ కారిడార్ ఇన్‌స్పెక్టర్‌గా రాజు శనివారం బాధ్యతలు చేపట్టారు.వారు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తామన్నారు.

మేడ్చల్ ఎస్సైకి ఉత్తమ సేవా పురస్కారం

మేడ్చల్, జనవరి 20 :మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నర్సింహాగౌడ్‌కు అత్యుత్తమ సేవా పురస్కారం లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీసు అధికారులను పోలీస్ శాఖ గుర్తించి, ఉత్తమ సేవ పురస్కారాలను ప్రతి ఏటా అందజేస్తుంది. అందులో భాగంగా అందజేసిన పురస్కారాలకు ఎస్సై నర్సింహాగౌడ్ ఎంపికయ్యారు. ఆయనకు సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి శనివారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేశారు.

నాగారంను అభివృద్ధి చేస్తాం..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20 : నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు లక్ష్మీనగర్ కాలనీలో రూ.6 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన నేతలు

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శనివారం ఉప్పల్ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నేతలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పార్లమెంట్ ఎన్నికలపై చర్చించారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని, కాంగ్రెస్‌పార్టీ గెలుపునకు కృషిచేయాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు.

- ఉప్పల్, జనవరి 20

శిల్పారామంలో నృత్యప్రదర్శనలు

ఉప్పల్‌లోని శిల్పారామంలో శనివారం అంకం శిలిషా శిష్యబృందం చేపట్టిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా కళాకారుల నృత్యాలతో సందర్శకులను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

- ఉప్పల్, జనవరి 20

అయోధ్యరాముల వారికి బంగారపు కాళ్ల కడియాలు..

మల్కాజిగిరి, జనవరి 20: అయోధ్య రాములవారికి బంగారపు కాళ్ల కడియాలు, వెండి మొలతాడు అల్వాల్ రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ తయారు చేయగా.. వాటికి పూజలు చేశారు. శనివారం అల్వాల్ రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య రాములవారికి తయారు చేసిన బంగారపు కాళ్ల కడియాలు, వెండి మొలతాడును అందచేయడానికి వెళ్లే ముందు బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రావణ్, రవి, సోని, నవీన్, మధు, రాజ్యలక్ష్మి, అలివేలు వాణి, వంశీ ప్రణయ్ కమార్, రజినీ, సోని, చైత్ర, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

ఘట్‌కేసర్, జనవరి 20 : ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను నాణ్యతా లోపాలు లేకుండా చేపట్టాలని చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ అధికారులకు సూచించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో సాధారణ నిధులు రూ.9లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, పచ్చదనం, మొక్కలపెంపకం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగారంలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, కమిషనర్ రాజేందర్ కుమార్

ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20 : 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని నాగారం మున్సిపాలిటీ కమిషనర్ రాజేందర్ కుమార్ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ఓటరు నమోదుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్, బీఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

కీసర మండలంలో..

కీసర, జనవరి 20 : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు కొత్త ఓటరుగా నమోదు చేసుకో వాలని కీసర మండల తాసీల్దార్ అశోక్‌కుమార్ సూచించారు. ఈనెల 21, 22తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు కోసం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో..

మేడ్చల్, జనవరి 20 : ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ టీఎస్‌వీఎన్ త్రిల్లేశ్వర్ రావు అన్నారు. శనివారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ.. ఆదివారం కూడా ఓటరు నమోదుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు.

పెట్రోలియం సంస్థల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ పద్మజ

ఆయిల్ చోరీలకు పాల్పడితే కఠిన చర్యలు

మల్కాజిగిరి జోన్ డీసీపీ పద్మజ

ఉప్పల్, జనవరి 20 : పెట్రోల్ ట్యాంకర్ల నుంచి ఆయిల్ చోరీలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి జోన్ డీసీపీ పద్మజ అన్నారు. ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్‌హాల్‌లో శనివారం పెట్రోలియం సంస్థల ప్రతినిధులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ పద్మజ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఆయిల్, గ్యాస్ కొరత లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా డ్రైవర్లు, కార్మికుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఇబ్బందులు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు రవీందర్, చంద్రశేఖర్, ఉప్పల్, మేడిపల్లి, నాచారం, చర్లపల్లి, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్లు ఎలక్షన్‌రెడ్డి, గోవిందరెడ్డి, నందీశ్వర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20 : ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కీసర తాసీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ సర్వేనంబర్ 586 ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను శనివారం పోలీస్ బందోబస్తుతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిశోర్, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ పరిధిలో..

చర్లపల్లి, జనవరి 20 : కాప్రా సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 199లో వెలిసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు, జీహెచ్ ఎంసీ అధికారులు కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామున పోలీసుల బందోబస్తు మధ్య ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, జమ్మిగడ్డలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కాప్రా మండల తాసీల్దార్ మతిన్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు కూల్చివేశారు.

10 దుకాణాల్లో చోరీ

పీర్జాదిగూడ, జనవరి20: తాళం వేసిన పది షాపుల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటనలు మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఘట్‌కేసర్ మండలం, నారపల్లి ప్రధానరోడ్డులో శుక్రవారం రాత్రి వరుసగా ఉన్న పది దుకాణాల్లో దొంగతనానికి పాల్పడ్డారు. శనివారం ఉదయం దుకాణాల యజమాను లు గమనించి.. పోలీసులకు సమాచారం అందించారు. ఐదు దుకాణాల్లో సుమారు రూ. 15 వేల నగదు చోరీ కాగా వరుసగా.. మరో ఐదు దుకాణాల్లో చోరీ కాలేదని బాధితులు తెలిపారు

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసి వినతిపత్రం ఇస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు

కాప్రా/మల్లాపూర్, జనవరి 20 : ఉప్పల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈమేరకు శనివారం ఆయన జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఓల్డ్‌మీర్‌పేట్ బండబావి ప్రాంతం అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు చేపట్టాల్సి ఉందని, పలు కాలనీల్లో బాక్స్ డ్రెయిన్ పనులు మంజూరు చేయాలని, చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్‌రావు, నేమూరి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ టెన్నిస్ వాలీబాల్ జట్టుకు నిఖిల్ ఎంపిక

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20 : జాతీయ సీనియర్ వాలీబాల్ జట్టుకు మర్రిపల్లిగూడకు చెందిన చిలుగూరి నిఖిల్ ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లాలో జరిగిన 3వ తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టెన్నిస్ వాలీబాల్ ఛాంపియన్ షిప్-2024లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నిఖిల్ సీనియర్ జట్టుకు ఎంపికయ్యారు. పంజాబ్ రాష్ట్రం శ్రీఅనట్నపూర్ సాహిబ్ పట్టణంలోని శ్రీ గురుతేజ్ బహదూర్ కల్సా కళాశాలలో వచ్చే నెల 2 నుంచి 4వరకు జరిగే టెన్నిస్ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-2024 టోర్నీలో నిఖిల్ తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొంటున్నారు. నిఖిల్‌ను కోచ్‌లు శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, మహేందర్, తోటి క్రీడాకారులు. గ్రామస్తులు అభినందించారు.

మేడ్చల్‌లో స్వచ్ఛ తీర్థ్

మేడ్చల్, జనవరి 20 : స్వచ్ఛ సర్వేక్షణ్ మహా అభియాన్‌లో భాగంగా శనివారం మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ తీర్థ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఈఈ జ్ఞానేశ్వర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జనవరి 20 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ సెక్షన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ సెక్షన్ ఏఈ నిఖిల్ తెలిపారు. 11 కేవీ ఎగ్‌వుడ్ ఫీడర్ పరిధిలోని ఈఎస్‌పీఐ, ఎలిగెంట్, ఎగ్‌వుడ్, స్వామి అండ్ సన్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అదేవిధంగా 11 కేవీ స్టేడియం ఫీడర్ పరిధిలోని స్టేడియం పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

దమ్మాయిగూడ, నాగారంలో ..

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 20 : దమ్మాయిగూడ, నాగారం, జవహర్ నగర్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈలు శ్రీనివాస్, కామేశ్వర్ రావులు ఒక ప్రకటనలో తెలిపారు. దమ్మాయిగూడ, జవహర్‌నగర్‌లలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు, నాగారంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మౌలాలి సబ్‌స్టేషన్ పరిధిలో..

కాప్రా, జనవరి 20 : మౌలాలి సబ్‌స్టేషన్ 11 కేవీ స్పెక్ట్రా ఫీడర్ పరిధిలోని మౌలాలి ఇండస్ట్రీయల్ ఏరియా,11 కేవీ కోకాకోలా ఫీడర్ పరిధిలోని కోకాకోలా కంపెనీ ప్రాంతాల్లో ట్రీకటింగ్, మెయింటెనెన్స్ పనుల కారణంగా ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

నారాయణరావు చానెల్ మరమ్మతులకు ప్రత్యేక చర్యలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 20 : సాగు భూములకు నిరంతరం నీరు అందించేందుకు నారాయణరావు చానెల్‌కు మరమ్మతులు చేపట్టనున్నట్లు ఇరిగేషన్ శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేందర్ తెలిపారు. ఘట్‌కేసర్ మండల పరిధి ఎదులాబాద్ గ్రామ శివారులోని నారాయణరావు చానెల్ కాలువను శనివారం ఆయన సందర్శించి, పరిశీలించారు. పీర్జాదిగూడలోని నారాయణరావు చానెల్ కత్వ నుంచి ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు వరకు ప్రవహిస్తున్న నారాయణ రావు చానెల్‌పై ఉన్న కల్వర్టులు, లక్ష్మీనారాయణ చెరువు కట్ట తూమును పరిశీలించారు. నారాయణరావు చానెల్ మరమ్మతుల కోసం రూ.2.25 కోట్లు, కాలువల మరమ్మతులకు రూ.75 లక్షలు, లక్ష్మీనారాయణ చెరువు మరమ్మతులకు రూ.1 కోటి 7 లక్షలు అవసరం అవుతున్నందున నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. చెరువులు, కాల్వలు, కుంటలు కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ ధర్మ, ఏసీఈలు హైదర్‌ఖాన్, సంజూ, ఈఈ బన్సీలాల్, అధికారులు ఉషారాణి, జ్యోతి, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to all concerned that our clients Sri. R.C Kumar , S/o. Late. R.Swamy and Sri. R. Rajanikanth, S/o. Late. R. Swamy have jointly executed a registered Development Agreement cum GPA in favour of Sri. Pendem Sudharma, S/o. P. Somaiah R/o. Flat No: 301, Green Rich Apartments, Uppal Bhagayath vide document no. 10375/2021 dated 23.11.2021 entrusting their land admeasuring 749 Sq. Yards i.e., plot nos. 266, 267 and 282, in Survey no. 94 & 95, situated at Annojiguda Village, Ghatkesar Mandal, Medchal Malkajgiri District, to develop the same into residential apartment complex. As said P. Sudharma utterly failed to proceed with construction of the complex as intended, further having perceived the acts of the builder in contravention of the terms of above referred DGPA dated 23.11.2021, my clients have chosen to cancel and terminate the DGPA dated 23.11.2021, accordingly my clients have issued cancelation notice dated 24.11.2023 terminating and cancelling the DGPA dated 23.11.2021 registered as document no. 10375/2021 and Sri. Pendem Sudharma was served with said notice. Our clients hereby inform all concerned that the DGPA dated 23.11.2021 registered as document no. 10375/2021 executed in favour of Sri. P. Sudharma stood cancelled and terminated with effect from 24.11.2023. In view of the above, the general public and all concerned are cautioned not to deal with said Sri. P. Sudharma with respect to above referred land in any manner and not to enter into any kind of agreement/s with regard to proposed project on above piece of land.

Sd/- **N.VENKAT REDDY**
N.KOTAMREDDY, Advocates
Plot No.2, Shivalayam, 2nd Floor, Chaitanyanagar, Near Telangana Chorasta, B.N. Reddy Nagar, Hyd-79
9494229869

తల్లీబిడ్డల అదృశ్యం

మల్కాజిగిరి, జనవరి 20: అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లీబిడ్డలు అదృశ్యమయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్ వెంకటాపురం దినకర్‌నగర్‌లో నివసిస్తున్న మల్లేశ్‌కు భార్య రేఖ(27), పాప ఉన్నారు. గత డిసెంబర్ 17న కుటుంబ విషయాలపై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అదే రోజు రేఖ దవాఖానకు అని వెళ్లి ఇప్పటి వరకు తిరిగిరాలేదు. అప్పటి నుంచి పలు ప్రాంతాలు, బంధువుల ఇండ్లలో గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

కౌకూర్‌లో వ్యక్తి ..

జవహర్‌నగర్, జనవరి 20: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... కౌకూర్ ప్రాంతంలో తోట అంజిరెడ్డి, సుమతి దంపతులు నివాసముంటున్నారు. ఈ నెల 19న అంజిరెడ్డి(45).. తన ఫోన్‌ను ఇంట్లోనే ఉంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

అంజిరెడ్డి(ఫైల్)